సంక్షేమ సారథికి ఘన నివాళి


నరసాపురం: స్టీమర్ రోడ్డులో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న చీఫ్‌విప్ ప్రసాదరాజు, పార్టీ శ్రేణులు


పాలకొల్లు: రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్, వైఎస్సార్ సీపీ నాయకులు


ఆచంట: మార్టేరులో రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

- వాడవాడలా వైఎస్సార్ జయంతి
- ఘనంగా నివాళులర్పించిన వైఎస్సార్ సీపీ శ్రేణులు

నరసాపురం రూరల్: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతని నరసాపురం పట్టణంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు అధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో తొలుత పార్టీ కార్యాలయంలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్టీమర్ రోడ్డు వైఎస్సార్ చౌక్‌వద్ద ప్రధాన కూడాలిలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు ఏ కష్టం వచ్చినా మొదటగా గుర్తొచ్చేది రాజశేఖరరెడ్డి పేరేనన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతిగా ఆయన ప్రజల గుండెల్లో చెరగని ముద్రవేసుకున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు పెండ్ర వీరన్న, బర్రి లీల, బంధన పూర్ణ చంద్రరావు, గుబ్బల రాధాకృష్ణ, బొక్కా రాధాకృష్ణ, బర్రి శ్రీవెంకటరమణ, కామన నాగిని, కొత్తపల్లి నాని, దొంగ మురళీకృష్ణ, చాగంటి సత్యనారాయణ, కామన బుజ్జి పాల్గొన్నారు. అలాగే మండలంలోని చిట్టవరం, సీతారాంపురం, లక్ష్మణేశ్వరం, సరిపల్లి గ్రామాల్లో జరిగిన వేడుకల్లో భారీ కేక్‌ను కట్ చేసి వైఎస్సార్, అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పేదల హృదయాల్లో చిరస్థాయిగా..

పాలకొల్లు అర్బన్: పేదల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్ అన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా పట్టణంలోని గాంధీబొమ్మల సెంటర్‌లోని ఆయన విగ్రహానికి శనివారం ఎమ్మెల్సీ శ్రీనివాస్, వైఎస్సార్ సీపీ శ్రేణులు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పార్టీ నాయకులకు పంచిపెట్టారు. ప్రభుత్వాసుపత్రిలో రోగులకు, బాలింతలకు పండ్లు, రొట్టెలు, పాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శ్రీనివాస్ మాట్లాడుతూ సంక్షేమ ప్రభుత్వం అంటే ప్రజలకు తెలియజేసిన నేత రాజశేఖరరెడ్డి అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ చెల్లెం ఆనందప్రకాష్, మాజీ ఎమ్మెల్సీ మేకా శేషుబాబు, వైఎస్సార్ సీపీ చింతలపూడి పరిశీలకుడు గుణ్ణం నాగబాబు, నాయకులు సాలా నరసయ్య, చందక సత్తిబాబు, ఎం.మైఖేల్‌రాజు, కుంచిలపల్లి వినిస్టన్ బాబు, పెదపాటి పెద్దిరాజు, చిట్టూరి ఏడుకొండలు, ముచ్చర్ల శ్రీరామ్, చిలువూరి కుమారదత్తాత్రేయవర్మ పాల్గొన్నారు. అలాగే పూలపల్లి వైఎస్సార్ జంక్షన్‌లో మాజీ ఎమ్మెల్సీ మేకా శేషుబాబు ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతిని నిర్వహించారు. మేకా రామకృష్ణ, దొమ్మేటి శ్రీనివాసు, ఉనికిలి శ్రీనివాసరావు, ఉనికిలి పెద్దిరాజు పాల్గొన్నారు.

తెలుగువారి గుండెల్లో చిరస్మరణీయుడు

పెనుమంట్ర: రైతు బాంధవుడు ఆరోగ్య ప్రదాత, తెలుగువారి గుండెల్లో దేవుడై నిలిచిన వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిరస్మరణీయుడని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. శనివారం మార్టేరులోని వైఎస్సార్ సెంటర్‌లో శనివారం దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్టేరులో ఉన్న వైఎస్ విగ్రహానికి శ్రీరంగనాథరాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజశేఖర్‌రెడ్డి గుండెచప్పుడైన 104, 108 ఆరోగ్యశ్రీ, జలయజ్ఞం వంటి పథకాలు దేశంలోని ఇతర రాష్ట్రాలు కూడా ఆదర్శంగా తీసుకుని అమలు చేయడం దేశ చరిత్రలో సువర్ణ అధ్యాయమన్నారు. అనంతరం కేకు కట్ చేసి వృద్ధులకు దుప్పట్లు, బ్రెడ్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు కర్రి గౌరీసుభాషిణి, కొవ్వూరి వేణుమాధవరెడ్డి, సత్తి వెంకటరెడ్డి, బుర్రా రవికుమార్, దొంగ దుర్గాప్రసాద్, చింతపల్లి గురు ప్రసాద్, మట్టాకు మారిరాము, మామిడిశెట్టి ధనలక్ష్మి, కర్రి వేణుబాబు పాల్గొన్నారు. అలాగే పెనుమంట్రలో వైఎస్సార్‌సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు తేతలి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో వెలగల వెంకటరమణ, కర్రి వెంకటనారాయణరెడ్డి(వాసు), వాసంశెట్టి కిరణ్, దేవేంద్రుడు, కొవ్వూరిచిన్నారెడ్డి, ముదునూరి నాగరాజు పాల్గొన్నారు. మార్టేరు వ్యవసాయ పరిశోధనా స్థానంలో సహ సంచాలకులు డాక్టర్ ఎం.భరత్‌లక్ష్మి ఆధ్వర్యంలో వైఎస్ జయంతిని నిర్వహించారు.

మొగల్తూరులో..

మొగల్తూరు: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని శనివారం మండలంలో ఘనంగా నిర్వహించారు. మొగల్తూరులో రాజశేఖరరెడ్డి విగ్రహానికి సర్పంచ్ పడవల మేరీ సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యుడు తిరుమాని బాపూజీ, వైఎస్ ఎంపీపీ కైలా సుబ్బారావు, ఉప సర్పంచ్ బోణం నర్సింహరావు పూల మాలవేసి నివాళులర్పించారు. ముత్యాలపల్లిలో రేవు రాంబాబు, కొల్లాటి రామారావు, కర్రి వీరా స్వామి ఆధ్వర్యంలో కోమటితిప్పలో పైడి రత్నరాజు, కొల్లాటి రాంప్రసాద్, అల్లూరి రంగరాజు, పేరుపాలెం సౌత్‌లో తిరుమాని విజయలక్ష్మి, కర్రి ఏసుబాబు, ఓసూరి విజ్జిబాబు, కేపీ పాలెంలో ఏఎంసీ చైర్మన్ కొల్లాబత్తుల రవికుమార్, కడలి సోంబాబు, డీఎస్‌వి సత్యనారాయణ, శేరేపాలెంలో తణుకుల మునేశ్వరరావు, రంగిశెటి ఏసు, కొత్తపల్లి బాబి, జగన్నాథపురంలో సరిపల్లి జ్యోతి ప్రసాదరాజు, సుబ్బరాజు, తోటకూర శివాజీ రాజు ఆధ్వర్యంలో వైఎస్ జయంతిని నిర్వహించారు.

రైతుబాంధవుడు డాక్టర్ వైఎస్సార్

పెనుగొండ: వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చిన రైతు బాంధవుడు డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి బాటలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పయనిస్తూ రైతుల అభ్యున్నతికి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. శనివారం దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని తూర్పుపాలెంలో కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ అందరి గుండెల్లో నిలిచిన మహోన్నత వ్యక్తి అన్నారు. కార్యక్రమంలో కేవీ నారాయణ రెడ్డి(వాసు), కర్రి గౌరి సుభాషిణీ, సుంకర సీతారామ్ పాల్గొన్నారు. ఇలపర్రులో పెనుగొండ దండు పద్మావతి, పడపట్ల పద్మనాగేశ్వరి, వేండ్ర వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో, పెనుగొండలో తోలేటి శ్రీను, కొవ్వూరి వేణు, మేడపాటి చంద్రమౌళీ ఆధ్వర్యంలో, ములపర్రులో కలగట సాగర్, జి.రాంబాబు, యాండ్ర మంగాదేవి ఆధ్వర్యంలో, సిద్ధాంతంలో చిన్నం ఏడుకొండలు, దామోదర్ ఆధ్వర్యంలో వైఎస్ జయంతిని నిర్వహించారు. ఆచంట మండలంలోని గ్రామాల్లో పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. చిల్లే లావణ్య, సుంకర సీతారామ్, కోట సరోజినీ వెంకటేశ్వరరావు, జక్కంశెట్టి చంటి, దిరిశాల విజయలక్ష్మి, జక్కంశెట్టి శ్రీరాములు, వైట్ల కిషోర్ యల్లమెల్లి బేబీరాజేష్ ఆధ్వర్యంలో వైఎస్ జయంతిని నిర్వహించారు.

వాడవాడలా వైఎస్సార్ జయంతి


పోడూరు : పీహెచ్‌సీలో రోగులకు బ్రెడ్ పంపిణీ చేస్తున్న నాయకులు

పోడూరు: వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా శనివారంవ పోడూరు పీహెచ్‌సీలో జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరి పెద్దిరాజు, ఎంపీపీ సబ్బితి సుమంగళి, సర్పంచ్ శెట్టిబత్తుల సువర్ణరాజు తదితరులు రోగులకు, గ్రామంలోని పేద వృద్ధులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ముందుగా బస్టాండ్ సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో పోతుమూడి రామచంద్రరావు, పోడూరి సత్యసాయిబాబా, రుద్రరాజు శివాజీరాజు పాల్గొన్నారు. కొమ్ముచిక్కాలలో జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరి పెద్దిరాజు, గుంటూరి చంటిరాజు, నాగరాజు బాలాజీవర్మ ఆధ్వర్యంలో, జిన్నూరులో సర్పంచ్ జమ్ము బేబీ మహాలక్ష్మి, ఏఎంసీ డైరెక్టర్ జమ్ము మృత్యుంజయరావు ఆధ్వర్యంలో, గుమ్మలూరులో పిల్లి నాగన్న, గొట్టుముక్కల సోనియా, రమేష్, అల్లూరి తిమ్మరాజు ఆధ్వర్యంలో వైఎస్ జయంతిని నిర్వహించారు.

యలమంచిలిలో...

యలమంచిలి: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి పాలనలో రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరిగిందని ఎంపీపీ రావూరి వెంకటరమణ అన్నారు. దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పార్టీ నాయకులతో కలిసి శనివారం ఆమె పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమం చివటపు నాగేశ్వరరావు, మల్లుల బుజ్జి, వెలిచేటి నరసింహా వర్మ, దొంగ విజయ్‌కుమార్, గుబ్బల శ్రీనివాస్, యాండ్ర శ్రీనివాస్, బల్రే చంద్రరావు తదితరులు పాల్గొన్నారు. యలమంచిలి సెంటర్‌లో ఉన్న వైఎస్సార్, బాలయోగి విగ్రహాల వద్ద మోకా నరసింహారావు ఆధ్వర్యంలో జయంతి వేడుకల్లో మేడిది విజయ జ్ఞానమణి, మానుకొండ సోమరాజు, మల్లుల నారాయణమూర్తి, ఊటాల రాజారావు పాల్గొన్నారు. ఏనుగువాని లంకలో మల్లుల ఏడుకొండలు, ఉల్లంపర్తి జాన్, పాలపర్తి ఇమ్మానుయేలు ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతిని నిర్వహించారు.


మొగల్తూరు: వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు


పెనుగొండ: తూర్పుపాలెంలో నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు


ఆచంట: వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు


యలమంచిలి: రాజశేఖరరెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

క్లుప్తంగా

పాస్టర్లకు సముచిత స్థానం


పాస్టర్ల సమావేశంలో మాట్లాడుతున్న చీఫ్‌విప్ ప్రసాదరాజు

మొగల్తూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత పాస్టర్లకు సముచిత స్థానం కల్పించారని చీఫ్ విప ముదునూరి ప్రసాదరాజు తెలిపారు. శనివారం మోడి గ్రామంలో ఏర్పాటు చేసిన మండల రాజధాని పాస్టర్స్ ఫెలోషిప్ 6వ వార్షికోత్సవ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకున్న కమిటీ సభ్యులు ఎం.దావీద్, సాధనాల రామారావు, ఎస్.జాన్ పీటర్, కె.సువర్ణరాజు, కె.రత్నం రాజు, పి కృపావరం, నేతలనాహోయులను ప్రసాదరాజు అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు బిషప్ డాక్టర్ జోషఫ్ రాజు కోమానపల్లి, వంగల పూడి జక్కరయ్య, జడ్పీటీసీ సభ్యులు తిరుమాని బాపూజీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పడవల సత్యనారాయణ పాల్గొన్నారు.

క్షీరారామలింగేశ్వరుని ఆలయ కార్యవర్గం ప్రమాణస్వీకారం


ప్రమాణస్వీకారం చేస్తున్న ఆలయ ట్రస్ట్‌బోర్డు నూతన కార్యవర్గం

పాలకొల్లు సెంట్రల్: పంచారామక్షేత్రం శ్రీ క్షీరా రామలింగేశ్వరస్వామి ఆలయం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. శనివారం ఆలయ ప్రాంగణంలో నూతన ట్రస్ట్‌బోర్డు సభ్యులతో ఆలయ కార్యనిర్వహణాధికారి యాళ్ల సూర్యనారాయణ ప్రమాణస్వీకారం చేయించారు. ట్రస్ట్‌బోర్డు ఛైర్మన్‌గా రెండవ పర్యాయం కోరాడ శ్రీనివాసు, ట్రస్ట్‌బోర్డు సభ్యులుగా పొత్తూరి పద్మ, తాతపూడి వెంకట ఉమా రామలింగేశ్వర శర్మ, చింతా కాత్యాయని, నీలంశెట్టి సత్యప్రసాద్, ముంగండ అన్నవరం, యాళ్ల వరలక్ష్మి, తరపట్ల విజయలక్ష్మి, కాండ్రేకుల రాజేశ్వరి, ఎక్స్ అఫిషియో మెంబర్‌గా సన్నిధిరాజు తదితరులు ప్రమాణస్వీకారం చేశారు.

వెలిచేటి సేవలు చిరస్మరణీయం


కోడేరులో వెలిచేటి రామలింగయ్య విగ్రహావిష్కరణ చేస్తున్న దృశ్యం

పెనుగొండ: ఆత్మీయ సేవా కేంద్రం వ్యవస్థాపక అధ్యక్షుడు వెలిచేటి రామలింగయ్య సేవలు చిరస్మరణీయమని ఐడీయా సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ నరేంద్ర అన్నారు. శనివారం కోడేరు ఆత్మీయ సేవా కేంద్రంలో రామలింగయ్య వర్ధంతి సందర్భంగా వెలిచేటి రామలింగయ్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. రామలింగయ్య పార్టీలకు, కులమతాలకు అతీతంగా చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో డాక్టర్ కపిల్ వెలిచెట్టి మోహన్ రావు, డాక్టర్ సుబ్బారావు, డీపీఎస్ వర్మ మనోరామ, కేతా గోపాల,ం నెక్కంటి కృష్ణ, వైట్ల కిషోర్, నెక్కంటి ప్రభాకర్, చింతపల్లి గురుప్రసాద్ పాల్గొన్నారు.

అపూర్వ కలయిక


1977-80 బ్యాచ్ విద్యార్థులు

పాలకొల్లు సెంట్రల్: అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి ప్రభుత్వ కళాశాల పూర్వవిద్యార్థుల సమేళనం శనివారం స్థానిక క్షత్రియ కల్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. 1977-80 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు 43 సంవత్సరాలు తరువాత కలుసుకుని తమ పాత జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. ఏఎస్ఏఎన్ఎం కళాశాలలో కూడా చదువుకున్న ఈ పూర్వ విద్యార్థులు వివిధ ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థిరపడి పదవీ విరమణ చేశారు. కార్యక్రమంలో క్షత్రియ సంక్షేమ పరిషత్ అధ్యక్షులు బీహెచ్ విశ్వనాథరాజు, సెక్రటరీ డాక్టర్ కేఎస్‌పీఎన్ వర్మ, వీపీఎస్ఎన్ రావు, సీహెచ్ భీమన్న, కుమారస్వామి, బంగారాజు, సూర్యప్రకాష్, మట్టా నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రమాద సమయంలో జాగ్రత్తలపై అవగాహన

పాలకొల్లు సెంట్రల్: ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు తమని తాము రక్షించుకోవలిన అవసరం ఉంటుందని ఎన్‌డీఆర్ఎఫ్ టీమ్ కమాండర్ ఇన్‌స్పెక్టర్ ఫింటు నంది తెలిపారు. శనివారం స్థానిక బీఆర్ఎంవీ ఉన్నత పాఠశాలలో దివ్యాంగులకు ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బంది అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సీహెచ్ పెద్దిరాజు, అసిస్టెంట్ జిల్లా ఫైర్ ఆఫీసర్ వైవీ జానకిరామ్, డిప్యూటి తహసీల్దార్ సిహెచ్ రవిరాజా పాల్గొన్నారు.

టీడీపీ నేతలు దిగజారుడు రాజకీయాలు మానుకోవాలి

ఉండి : ప్రజా సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి సిద్ధమైన సమయంలో అది తెలుసుకుని అదే ప్రాంతంలో నిరసన తెలపడం తగదని, టీడీపీ ఎమ్మెల్యే మంతెన రామరాజు చిల్లర రాజకీయాలు మానుకోవాలని వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి బడుగు బాలాజీ శనివారం పత్రికా ప్రకటనలో విమర్శించారు. గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.20 లక్షలు మంజూరు చేస్తుందన్నారు. దానిలో భాగంగానే ఉండి సంతమార్కెట్ నుంచి వెంకటేశ్వరస్వామి ఆలయం వరకు రోడ్డు నిర్మాణానికి పూనుకుంటున్న సమయంలో అది తెలుసుకుని అదే ప్రాంతంలో నిరసన చేపట్టి తమ వల్లే రోడ్డు నిర్మాణం జరిగిందని ప్రజలను మోసం చేయాలని చూడడం టీడీపీ నాయకుల దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమన్నారు. 2014-19 వరకు టీడీపీ ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా ఉండి కూడా ఇదే సమస్యను, డ్రెయినేజీ నిర్మాణాన్ని మీరెందుకు చేపట్టలేకపోయారంటూ బాలాజీ ప్రశ్నించారు.

కేవీకేలో రైతు దినోత్సవం

ఉండి : దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని పురస్కరించుకుని ఉండి మండలం ఎన్నార్పీ అగ్రహారంలోని కృషీ విజ్ఞాన కేంద్రంలో శనివారం రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ మల్లికార్జున రావు మాట్లాడుతూ వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాల్లోను రైతులు ప్రావీణ్యత పొందాలన్నారు.

పేదలకు మేలు చేయడమే వైఎస్సార్ సీపీ లక్ష్యం


లిఖితపూడిలో ధ్రువీకరణ పత్రాలను అందిస్తున్న చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు


దిగమర్రు గ్రామ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్

నరసాపురం రూరల్: పేదలకు మేలు చేయడమే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు అన్నారు. శనివారం నరసాపురం మండలం సరిపల్లి, లిఖితపూడి గ్రామ సచివాలయాల వద్ద జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికి మేలు చేయడానికే రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్షకు శ్రీకారం చుట్టిందన్నారు. దీనిలో అర్హులైన వారందరికీ కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలతో పాటు కౌలురైతు కార్డులు ఆయన పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలను అందించారు. కార్యక్రమాల్లో జెడ్పీటీసీ సభ్యుడు బొక్కా రాధాకృష్ణ, ఎంపీడీవో ఎన్వీ శివప్రసాద్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పాలకొల్లులో..

పాలకొల్లు అర్బన్: ప్రతీ పేదవాడికి నవరత్నాలు అందించడమే లక్ష్యంగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్ అన్నారు. పాలకొల్లు మండలం గవరపేట, దిగమర్రు గ్రామాల్లో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమంలో నిర్వహించిన గ్రామసభలో ఎమ్మెల్సీ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరత్నాలు పొందడానికి అర్హత ఉండి సాంకేతిక కారణాలతో పథకాలు నిలిచిపోయిన లబ్ధిదారులకు మేలు చేయడానికి సీఎం జగన్ ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సంక్షేమ పథకాల్లో అవినీతి లేకుండా వలంటీర్ల ద్వారా లబ్ధిదారులకు అందించడం గొప్ప విషయంగా భావించాలన్నారు. గవరపేటలో దేవాలయం అభివృద్ధికి రూ.10 లక్షలు, అలాగే ఇంటింటికీ ఉచిత కుళాయి అందించడానికి రూ.50 లక్షలతో పైపులైన్ విస్తరణకు నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. 419 మందికి పలు రకాల ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. అలాగే దిగమర్రులో జరిగిన గ్రామ సభలో మాట్లాడుతూ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరుకు సీఎం జగన్ దృష్టికి తీసుకువెళతానని హామీ ఇచ్చారు. కార్యక్రమాల్లో సర్పంచ్‌లు రాపాక నగేష్‌కరుణాకర్, పొలిమేర వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ మేకా శేషుబాబు, జడ్పీటీసీ నడపన గోవిందరాజుల నాయుడు, గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేటి సూర్యనారాయణ, ఎంపీడీఓ సంగాని వెంకటేశ్వరరావు, తహసీల్దార్ సీహెచ్ పెద్దిరాజు, చిట్టూరి ఏడుకొండలు, చిలువూరి కుమారదత్తాత్రేయవర్మ, ఎం.మైఖేల్‌రాజు, పార్కి వెంకటరత్నం, పెదపాటి వెంకటరత్నం పాల్గొన్నారు.

యలమంచిలిలో..

యలమంచిలి: అర్హత ఉండి ప్రభుత్వ పథకాలు అందని లబ్ధిదారులకు న్యాయం చేయడానికి జగనన్న సురక్ష కార్యక్రమం అద్భుతమైన వేదికని తహసీల్దార్ మాతా సునీల్‌కుమార్ అన్నారు. యలమంచిలి గ్రామంలో జరుగుతున్న జగనన్న సురక్ష సర్వేను శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. సర్వేలో అడుగుతున్న ప్రశ్నలను నిశితంగా పరిశీలించారు. ఆయన వెంట గ్రామ కార్యదర్శి పాలా శారదా శ్రీనివాస్, వీఆర్వో గోటేటి లక్ష్మీ నరసింహారావు (బుజ్జి) తదితరులు ఉన్నారు.

నేడు వైఎస్సార్ సీపీ కార్యాలయం ప్రారంభం

కాళ్ల : కాళ్ల మండలం పెద అమిరం గ్రామంలో నియోజకవర్గస్థాయిలో నూతనంగా నిర్మించిన వైఎస్సార్ సీపీ క్యాంప్ కార్యాలయాన్ని ఆదివారం ప్రారంభించనున్నారు. నియోజవర్గ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా రాష్ట్రీయ రహదారిని అనుకుని పెదఅమిరం గ్రామంలో నూతన కార్యాలయం నిర్మించారు. ఈ కార్యాలయాన్ని శాసనమండలి చైర్మన్ కొయ్యేమోషన్ రాజు, మాజీ మంత్రులు చెరుకువాడ శ్రీ రంగనాథరాజు, పేర్ని నాని, ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాద్ రాజు, భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్, నియోజకవర్గ పరిశీలకులు రైతు సూర్య ప్రకాష్‌రావు, మేడిది జాన్సన్, గోకరాజు రామరాజు, పాతపాటి శ్రీనివాసరాజు హాజరవుతారని తెలిపారు. ప్రముఖుల చేతుల మీదుగా కార్యాలయం ప్రారంభించినట్లు పార్టీ నాయకులు తెలిపారు.

సేవాదళ్ విభాగం సైనికుల్లా పని చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు

నరసాపురం రూరల్: వైఎస్సార్ సీపీకి సేవాదళ్ విభాగం వెన్నెముక లాంటిదని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు అన్నారు. సోమవారం ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి క్యాంపు కార్యాలయంలో నరసాపురం నియోజకవర్గ సేవాదళ్ విభాగ సభ్యులతో జరిగిన సమావేశంలో ప్రసాదరాజు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ బడుగు బలహీన వర్గాలకు అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. వైఎస్సార్ సీపీలో సేవాదళ్ విభాగానికి ఒక ప్రత్యేకత ఉందని అన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకు వెళ్లడానికి, సోషల్ మీడియాలో మరింత ఉత్సాహంగా పాల్గొని ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టడానికి సేవాదళ్ విభాగం మరింత ముందుండాలన్నారు. సీఎం జగన్‌ను ఢీకొట్టడానికి అన్ని రాజకీయ పార్టీలు ఏకమవుతున్నాయని, ఈ సందర్భంలో పార్టీని బలోపేతం చేయడంలో సేవాదళ్ పాత్ర కీలకమని ప్రసాదరాజు అన్నారు.

వెటర్నరీ ల్యాబ్ ప్రారంభం

ఉండి: డాక్టర్ వైఎస్సార్ నియోజకవర్గస్థాయి పశువ్యాధి నిర్ధారణ ప్రయోగశాలను శనివారం ఉండిలో ఎమ్మెల్యే మంతెన రామరాజు ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పశువుల ఆరోగ్య పరిరక్షణ కోసం ఏర్పాటు చేసిన ల్యాబ్‌ను ఉండిలో ఏర్పాటు చేశారు. ఈ ల్యాబ్‌లో పశువుల పేడ, రక్తం, పాలు, మూత్రం, చర్మవ్యాధులు, యాంటీబోటిక్ పరీక్షలు నిర్వహించి పశువుల ఆరోగ్య వివరాలు తెలియపరుస్తారు. ప్రారంభోత్సవంలో జెడ్పీటీసీ రణస్తుల కనకదుర్గ, ఎంపీపీ ఇందుకూరి శ్రీహరి నారాయణరాజు, సర్పంచ్ కమతం సౌజన్య, రణస్తుల మహంకాళి, జవహర్ హుస్సేన్ పాల్గొన్నారు.

నేతన్నలకు ఎంతో మేలు


దగ్గులూరులో విలేకరులతో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు

పాలకొల్లు అర్బన్: వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని పథకం ప్రకారం అబాసుపాలు చేయడమే లక్ష్యంగా టీడీపీ నాయకులు ఆ పార్టీ కరపత్రికతో దుష్ప్రచారంతో కూడిన వార్తలు ప్రచురిస్తున్నారని దగ్గులూరు వైఎస్సార్ సీపీ నాయకులు మండిపడ్డారు. శనివారం గ్రామ సర్పంచ్ విశ్వనాథం కనకభద్రం, వైఎస్సార్ సీపీ శ్రేణులు విలేకరులతో మాట్లాడారు. నేతన్న నేస్తం అమలు చేసి మగ్గం ఉన్న ప్రతి నేతన్నకు రూ.24వేలు ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. గ్రామానికి చెందిన బొప్పె నాగశంకర మాణిక్యం, లక్కింశెట్టి వాణి వరలక్ష్మి ప్రభుత్వానికి వ్యతిరేకంగా చెప్పినట్లు స్థానిక టీడీపీ నేత ప్రోత్సాహంతో టీడీపీ అనుకూల పత్రికల్లో ప్రచురించారన్నారు. అయితే తాము అలా చెప్పలేదని, వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో తమకు నేతన్న నేస్తం, వైఎస్సార్ భరోసా, వైఎస్సార్ చేయూత, పింఛన్ తదితర పథకాల ద్వారా లబ్ధి పొందామని వివరించారు. సమావేశంలో మాజీ సర్పంచ్‌లు సప్పరపు కోటేశ్వరరావు, పొన్నా వీర బసవయ్య, వైసీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు శలా విశ్వనాథం, సప్పరపు ప్రసాద్, రావి సర్వేశ్వరరావు, కొడమంచిలి గోవింద్, యర్రా వనమరాజు పాల్గొన్నారు.